బాధితులకు చేయూత

జూలపల్లి, జూన్ 15: జూలపల్లికి చెందిన నిరుపేద వృద్ధురాలు కొండ అనసూర్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. శనివారం పద్మశాలీ సేవా సంఘం నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సుల్తానాబాద్‌కు చెందిన జిల్లా అడ్‌హాక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య బాధిత బియ్యంతోపాటు, నగదు అందజేశారు. సంఘం మండలా ధ్యక్షుడు దేవసాని లక్ష్మీపతి, యూత్ అధ్యక్షుడు మేర్గు కనుకయ్య, నాయకులు అందె రాజయ్య, దీకొండ పోచమల్లు, ఉప్పుల తిరుపతి, దీకొండ ఆంజనేయులు, బైరి భూమయ్య, చందు ఉన్నారు.

డీహెచ్‌పీఎస్ కరపత్రం ఆవిష్కరణ

కోల్‌సిటీ, జూన్ 15: ఈనెల 18, 19, 20 తేదీల్లోరాష్ట్ర స్థాయి డీహెచ్‌పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేశ్, నగర కార్యదర్శి రాజయ్య తెలిపారు. నివారం భాస్కర్‌రావు భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ శిక్షణ తరగతులకు దళిత మేధావులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇందులో తిరుమల, రాజయ్య, కుమారస్వామి, కనకయ్య, లక్ష్మణ్, నారాయణ ఉన్నారు.

గురుకుల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

జ్యోతినగర్, జూన్ 15: రామగుండం గురుకుల పాఠశాలలో శ్రీ సీతారామ సేవా సమితి బాధ్యులు శనివారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఎనిమిదో తరగతికి చెందిన సుభద్ర, ఆరో తరగతికి విద్యార్థి స్వాతి, ఇంటర్ చదువుతున్న పూనమ్‌కు బ్యాగులను అందజేవారు. సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, సభ్యులు కంది సుజాత, మేడగోని స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మృగాడికి ఉరే సరి

- ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి, పీవోడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ నేతలు
- రామగుండంలో నిరసన
- చిన్నారి చిత్రపటం వద్ద నివాళి

ఎన్టీపీసీలో నిరసన తెలుపుతున్న పీవోడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ నాయకులు

జ్యోతినగర్, ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 15: సుల్తానాబాద్‌లోని ఓ రైస్‌మిల్లులో తల్లితో కలిసి నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను అపహరించి లైంగికదాడి చేసి హతమార్చిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు భూషిపాక సంతోష్ మహారాజ్, బీజేపీ రాష్ట్ర మహిళా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సోమారపు లావణ్య, సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ వేరువేరుగా విడుదల చేసిన ప్రకటల్లో డిమాండ్ చేశారు. నిందితుడిని బహిరంగంగా శిక్షించి రైసుమిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ని చట్టాలు తెచ్చినా చిన్నారులు, మహిళలపై అఘాత్యాలు ఆగడం లేదన్నారు. ఈ సందర్భంగా లావణ్య చిన్నారి చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎన్టీపీసీలో పీవోడబ్ల్యూ నిరసన

జిల్లాలోని సుల్తానాబాద్ రైస్‌మిల్లులో చిన్నారిపై లైంగికదాడి చేసి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని శనివారం ఎన్టీపీసీలో ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. 'నిందితుడికి ఉరే సరి..అతివలపై అఘాయిత్యాలను అరికట్టండి' అనే బ్యానర్‌ను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శంకర్, పీవోడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ నాయకులు టీ లక్ష్మీ, ఎస్ రాయమల్లమ్మ, మహేశ్వరి, కమల, సరోజని, బుచ్చన్న, రాయమల్లు, ఆ నంద్, రవి, కే మహేందర్, తిరుపతి తదితరులు ఉన్నారు.

స్కూల్ అభివృద్ధికి ఎన్ఆర్ఐ సహకారం

- శ్రీపాల్‌రెడ్డిని అభినందించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్
- విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్పోర్ట్స్ షూ పంపిణీ

శ్రీపాల్‌రెడ్డి వితరణ చేసినబ్యాగులు, షూస్‌ను విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

ధర్మారం,జూన్15: ప్రభుత్వ స్కూల్ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతులు సమకూర్చిన కానంపల్లికి చెందిన శ్రీపాల్‌రెడ్డిని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అభినందించారు. రిటైర్డ్ వీఆర్‌వో కోమటిరెడ్డి లింగారెడ్డి తనయుడు శ్రీపాల్‌రెడ్డి కొన్నేండ్ల క్రితం అమెరికా వెళ్లాడు. ఆయన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్నాడు. స్కూల్‌లో బోర్‌వెల్, విద్యార్థులు ఆట స్థలం చదును చేయించి వారు ఆడుకోవటానికి వసతుల కల్పన, స్కూల్ బ్యాగ్‌లు, స్పోర్ట్స్ షూతో పాటు డ్రెస్, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆంగ్ల మాధ్యం బోధనకు ఎల్ ఈడీ స్క్రీన్ ఏర్పాటు, ప్రత్యేక వలంటీర్ తదితర సౌకర్యాలను ఆలంబన ఫౌండేషన్ ద్వారా సమకూర్చాలని నిర్ణయించారు. బడిబాటలో భాగంగా శనివారం స్కూల్ అవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించగా హాజరైన ఎంపీడీవో విద్యార్థులకు బ్యాగ్ లు, స్పోర్ట్స్ షూ, డ్రెస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సొంతూరిపై మమకారంతో ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్న ఎన్ఆర్ఐ శ్రీపాల్‌రెడ్డి ఆదర్శనీయుడని కొనియాడారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఎంఈవో ఛాయాదేవి, ఎంపీవో రమేశ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ గుర్రం రమ, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సుజాత, వీవీలు శ్రీలేఖ, జ్యోతి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్‌రెడ్డి, నాయకులు కోమటిరెడ్డి లింగారెడ్డి, నాగుల రాజేశం, ఫౌండేషన్ సభ్యురాలు శ్రీలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ

మంథని, జూన్ 15: 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ నులి పురుగునివారణ మాత్రలు పంపిణీ చేయాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్‌పీలతో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్‌స్వామి శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఈ నెల 20, 21 తేదీల్లో అన్ని వార్డుల్లో నులి పురుగునివారణ మాత్రలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. అధికారులు, సిబ్బంది నిర్ణీత వయస్సు గలిగిన పిల్లలందరికీ వేయించాలని సూచించారు. వానకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం చేసి అంధులకు చూపును ప్రసాదించాలి

ఓదెల, జూన్ 15: మరణాంతరం నేత్రదానం చేసి అంధులకు చూపును ప్రసాదించాలని సదాశయ ఫౌండేషన్ సభ్యులు కోరారు. ఓదెలలో మరణించిన కానుగంటి లక్ష్మీపతి నేత్రాలను కుటుంబీకులు దానం చేశారు. దశదిన కర్మ సందర్భంగా శనివారం సంస్మరణ సభ నిర్వహించారు. ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ మరణానంతరం మనిషి శరీర భాగాలు వృథాగా మట్టిలో కలిసిపోవడం కంటే దానం చేయడం మంచిదని పేర్కొన్నారు. నేత్రదాత కుటుంబాన్ని అభినందించారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి, సభ్యులు కొండ్ర వేణు, మల్లేశం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మధుకర్, వినోద్, నవీన్, తిరుపతి, సత్యం ఉన్నారు.

లక్ష్మీపతి కుటుంబసభ్యులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న సదాశయ ఫౌండేషన్ బాధ్యులు

అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా

- కేశోరాం గేట్ మీటింగ్‌లో బీఆర్ఎస్ నేత కౌశిక హరి

మాట్లాడుతున్న కౌశికహరి

పాలకుర్తి, జూన్15: కేశోరాం కాంట్రాక్టు కార్మికులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని బీఆర్ఎస్ నేత కౌశిక హరి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఫ్యాక్టరీ వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈనెల 18న జరుగనున్న కేశోరాం కాంట్రాక్టు కార్మికుల సంఘం ఎన్నికల్లో తమ ప్యానల్ ప్రధానకార్యదర్శి అభ్యర్థి మాదాసు శ్రీనివాస్ మోటర్‌సైకిల్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. సుదర్ఘీకాలంగా కేశోరాం ఫ్యాక్టరీలో కార్మిక సంఘాలకు నాయకత్వం వహించానని, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల తరపున జరిగిన పోరాటంలో లాఠీ దెబ్బలు సైతం తిన్నట్లు గుర్తుచేశారు. కాంట్రాక్టు కార్మికులకు బేసిక్ పర్మినెంటు, క్వార్టర్లు, స్కిల్డ్ వేతనాలు, వేతన రేట్లు పెంపుదలకు యాజమాన్యంతో రాజీలేని పోరాటం చేస్తానన్నారు. గతంలో ప్రాతినిధ్యం వహించిన కార్మిక సంఘాల నాయకులు, కార్మికుల నుంచి లక్షలు డబ్బులు తీసుకుని రేట్లు పెంచకుండా కాలయాపన చేయడంతో సుమారు 300 మందికి నష్టం జరిగిందన్నారు. తమను గెలిపిస్తే మెరుగైన బొనస్ ఇప్పించడంతోపాటు, ప్రతినెలా 7వ తేదీన వేతనాలు చెల్లించాలని యాజమాన్యంతో పోరాడతానని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి అభ్యర్థి మాదాసు శ్రీనివాస్, కార్మికులు పెరుమాండ్ల రమేశ్‌గౌడ్, కొండకృష్ణ, శ్రీధర్ పాల్గొన్నారు.

బూడిద కాలుష్యాన్ని అరికట్టాలి

జ్యోతినగర్, జూన్ 15: రామగుండం కుందనపల్లి ఏరియాలోని ఎన్టీపీసీకి చెందిన యాప్‌పాండ్ నుంచి వెలుబడుతున్న బూడిద కాలుష్యాన్ని అరికట్టాలని 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ అధికారులను కోరారు. ఈదురు గాలులకు భారీ ఎత్తున ఎన్టీపీసీ బూడిద పైకి లేచి సమీప కుందనపల్లి, రామగుండం రైల్వేస్టేషన్, అక్బర్‌నగర్, మొగుల్‌పహాడ్ ప్రాంతాలను కమ్మేస్తున్నదన్నారు. ఈ సమస్యపై శనివారం జిల్లా ఆదనపు కలెక్టర్‌కు విన్నవించామని వెల్లడించారు.

27న బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు

రామగిరి, జూన్ 15: సింగరేణి మహిళా ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసం సింగరేణి ఆధ్వర్యంలో ఈనెల 27న గోదావరిఖని ఏరియా హాస్పిటల్‌లో బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించనున్నామని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు ప్రకటనలో తెలిపారు. 45 సం.లు పైబడిన మహిళలకు ఈ పరీక్షలు చేస్తారని, ఈనెల 24,25 తేదీల్లో ఏరియా దవాఖానలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. 100 మందికి మాత్రమే అవకాశం ఉన్నదని వెల్లడించారు.

అంబేద్కర్ మెమోరియల్ పార్క్‌లో పుట్ట మధూకర్

మంథని, జూన్ 15: ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మాయావతి నిర్మించిన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ సామాజిక పరివర్తన్ ప్రతిక్ స్థల్(అంబేద్కర్ మెమోరియల్ పార్క్)ను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం సందర్శించారు. అక్కడి అంబేద్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు.

19న తైబజార్ వేలం

పెద్దపల్లి, జూన్ 15: పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో 2024-2025 రానికి గాను ఈ నెల 19న తైబజార్ కాంట్రాక్ట్ కోసం బహిరంగ వేలం నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నేటి నుంచి 19వ తేదీ ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో 50వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మచ్చుపేటలో కళాజాత

ముత్తారం, జూన్ 15: బడిబాట, పరిసరాల పరిశుభ్రతపై సారథి కళాకారుల బృందం మచ్చుపేటలో శనివారం కళాజాత నిర్వహించింది. కళాకారులు ఆటపాటలతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇక్కడ కళాకారులు ఇల్లందుల మల్లేశ్‌గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, శ్రీవల్లి ఉన్నారు.

జాబ్స్ పొందిన విద్యార్థులకు ఎంపిక పత్రాలు అందజేస్తున్న డైరెక్టర్ నవత, ప్రిన్సిపాల్

'మదర్ థెరిస్సా'లో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్

- 215 మంది విద్యార్థుల హాజరు
- ఎంఎన్‌సీల్లో 57 మందికి ఉద్యోగాలు

పెద్దపల్లిరూరల్, జూన్ 15: పెద్దబొంకూర్ మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. టాటా ఆక్సెంచర్, డిలైట్ టెలీఫర్మార్మెన్స్, టీం టీజ్ ఎల్ అండ్‌టీ ఫైనాన్స్ తదితర మల్టీనేషనల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. గత, ఈ ఏడాది బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. సుమారు 215 మంది విద్యార్థులు పాల్గొనగా 57 మందికి వివిధ కంపెనీల నుంచి ఉద్యోగావకాశాలు లభించినట్లు కాలేజీ డైరెక్టర్ అడవల్లి నవత, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అడవల్లి నవీన్, డైరెక్టర్ నవతకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

ఉద్యోగోన్నతుల్లో అన్యాయంపై ఆగ్రహం

- బాషా పండిట్ల నిరసన గళం

మడక పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఓదెల, జూన్ 15: ఉద్యోగోన్నతుల్లో అన్యాయంపై భాషా పండిట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్కారు వైఖరిపై శనివారం మండలంలోని మడక పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అర్హత గల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను కలుపుకుని కామన్ సీనియార్టీతో స్కూల్ అసిస్టెంట్ భాషా పండిట్లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్కారు దిగిరాకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

చంద్రపాల్ సేవలు ప్రశంసనీయం

చంద్రపాల్ దంపతులను సన్మానిస్తున్న కళా సంఘాల బాధ్యులు

కోల్‌సిటీ, జూన్ 15: రామగుండం కళారంగానికి కోలిండియా కళాకారుడు చంద్రపాల్ చేసిన సేవలు ప్రశంసనీయమని కళా సంఘాల సమాఖ్య బాధ్యులు పేర్కొన్నారు. ఇటీవల సింగరేణిలో విరమణ పొందిన చంద్రపాల్ దంపతులను గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో చౌరస్తాలోని సమాఖ్య కార్యాలయంలో శనివారం శాలువాలు, పూలమాలలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అధ్యక్షుడు కనకం రమణయ్య మాట్లాడుతూ కోలిండియా సాంస్కృతిక పోటీల్లో హాస్యాభినయ విభాగంలో ఉత్తరాది వారితో పోటీపడి పతకం సాధించడం కోసం చంద్రపాల్ హిందీ భాషపై పట్టు సాధించాడని కొనియాడారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాదరి వాసు ఉన్నారు.

స్కూళ్లలో సమస్యలు పరిష్కరించండి

పెద్దపల్లి రూరల్: ఎంఈవోకు వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

పెద్దపల్లిరూరల్, జూన్ 15: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యాధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. పెద్దపల్లి రూరల్ మండల ఎంఈవో నరేందర్‌కుమార్‌కు కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్‌గౌడ్, జిల్లా ఆఫీస్ బేరర్, కల్వల శ్రీకాంత్, స్టాలిన్, అర్న కొండ సాయిరాం, ఆజాద్, మల్యాల అశ్విన్, రమేశ్ తదితరులు ఉన్నారు.

జ్యోతినగర్, జూన్ 15: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించాలని శనివారం ఎంఈవో ఆఫీసులో సీసీవోకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రీతం వినితిపత్రం అందజేసి మాట్లాడారు. మరుగుదొడ్లు నిర్మించాలని, నాణ్యమైన భోజనం పెట్టాలని కోరారు. ఇక్కడ నాయకులు సంగె రాహుల్, పప్పు శ్రీకాంత్, నాగేశ్వర్, తదితరులు ఉన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ముత్తారం, జూన్15: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల విద్యావనరుల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మంథని నియోజకవర్గ కన్వీనర్ ఎడవెన కౌశిక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఫ్యాన్లు రిపేర్ చేయించాలని, బెంచీలను అందుబాటులో ఉంచాలని, తాగునీరు, టాయిలెట్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ సిద్ధార్థ, ఈశ్వర్, సందీప్ పాల్గొన్నారు.

చెరువు శిఖం కబ్జాపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

ఫిర్యాదు చేస్తున్న ముదిరాజ్ కులస్తులు

ముత్తారం, జూన్ 15: ముత్తారం ఊర చెరువు శిఖం భూమి కబ్జా చేస్తున్నారని తహసీల్దార్ సుమన్‌కు గ్రామ ముదిరాజ్ కులస్తులు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ 36 ఎకరాలున్న చెరువు శిఖాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఇక్కడి మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, బాధ్యులపై చట్టపరంగా చర్యలకు ఉపక్రమించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ముదిరాజ్ సొసైటీ సెక్రటరీ కుక్కల చంద్రమౌళి, అనుముసమ్మయ్య, శంకర్, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గెలిపిస్తే న్యాయం కార్మికులకు చేస్తా

పాలకుర్తి, జూన్15: కేశోరాం ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ కార్మికులు గుర్తింపు సంఘంలో గెలిచిన రాజకీయ నాయకులకు భయపడి హక్కులు కోల్పోతున్నారని, స్వతంత్ర అభ్యర్థి కాల్వ నరేశ్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం బసంత్‌నగర్ ప్రెస్‌భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. అడ్వకేట్ బుట్ట దామోదర్ అధ్యక్షుడిగా, తాను ప్రధాన కార్యదర్శిగా బరిలో ఉన్నామన్నారు. తమను గెలిపిస్తే కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 18న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. సమావేశంలో ప్యానల్ అధ్యక్షుడు బుట్టిదామోదర్(అడ్వకేట్), కార్మికుడు పుట్టసంపత్, బుట్టి మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు సాధిస్తా..

- పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి

పాలకుర్తి, జూన్15: తమను గెలిపిస్తే కేశోరాం కాంట్రాక్టు కార్మికుల హక్కులు సాధిస్తామని పర్మినెంటు కార్మికసంఘం అధ్యక్షుడు బయ్యపుమనోహర్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు. తమ ప్యానల్ తరపున నగునూరి రమేశ్ (ఆటో) గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుతం పర్మినెంట్ కార్మిక సంఘం తరపున ప్రాతినిధ్యం వహిస్తు బోనస్, వారసత్వ ఉద్యోగాలు, మెరుగైన బేసిక్, అందరికీస్కిల్డ్ రేట్లు సాధిస్తామన్నారు. యాజమాన్యాన్ని కాపాడుకుంటునే, కార్మికుల తరుపున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి అభ్యర్థి నగునూరి రమేశ్, నాయకులు దాడి మహేశ్, పర్శవేణి శ్రీనివాస్, ముక్కెర శ్రీనివాస్, రాజానాయక్, కొమురయ్య, రవి, ఆశోక్, కుమార్, సదయ్య పాల్గొన్నారు.

గెస్ట్ టీచర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ధర్మారం,జూన్15: నంది మేడారం తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాలలో బోధించేందుకు గెస్ట్ టీచర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ మాధవిలత ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ సంస్కృతం, గణితం, పీజీటీ (ఫిజిక్స్), పీజీటీ ఇంగ్లిష్ బోధించేందుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 18న ఉదయం 11 గంటలకు విద్యాలయంలో నిర్వహించే డెమో క్లాస్‌కు హాజరు కావాలని కోరారు. వివరాలకు 7702100881 లో సంప్రదించాలని సూచించారు.

జవాన్‌కు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సన్మానం

గోదావరిఖని,జూన్ 15: రామగుండం 27వ డివిజన్ బస్టాండ్ కాలనీకి చెందిన మాదరవేణి మంజుల రమేశ్ కొడుకు అజయ్‌కుమార్ కశ్మీర్‌లో సైనికుడిగా నియామకమయ్యారు. మద్రాస్ రెజిమెంట్లో శిక్షణ పూర్తి చేసుకొని ఇటీవలే ఇంటికి చేరుకున్నాడు. శనివారం మాజీ మంత్రి కొప్పులను ఆయన నివాసంలో కలిశాడు. ఈ సందర్భంగా ఈశ్వర్ అజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. అజయ్ తండ్రి రమేశ్ ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కొడుకును ఆర్మీలో చూడాలన్న కలను సహకారం చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అచ్చ వేణు, కాలనీ వాసులు సత్యనారాయణ, కోటేశ్వరరావు, రాములు, శ్రీనివాస్, కొంరయ్య, లింగయ్య, దేవి లచ్చయ్య ఉన్నారు.

ఈపీ ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్స్

గోదావరిఖని,జూన్ 15: అంతర్గత ఈపీ ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్స్‌ను పారదర్శకంగా నిర్వహిస్తామని జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. ఆర్జీ-1లో పని చేస్తున్న సింగరేణి ఉద్యోగులు 330 మంది ఈపీ ఆపరేటర్లు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, ఇటీవల హాల్ టికెట్లు జారీ చేశామని పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు జేఎల్ఎన్ స్టేడియంలో ప్రాక్టికల్స్ ఉంటాయని వెల్లడించారు. అర్హత సాధించిన వారికి 30న రాత పరీక్ష ఉంటుందని తెలిపారు.

'ఉచిత మస్టర్లపై చర్యలు తీసుకోవాలి'

రామగిరి, జూన్ 15: సింగరేణి ఆర్జీ-3 లోని ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో సూపర్‌వైజర్లు ప్రతి రోజూ మస్టర్లు వేసుకుంటూ విధులకు రాకుండానే వెళ్తున్నారని ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆరోపించారు. నిబంధనల ప్రకారం సూపర్‌వైజర్ గార్డులాగా యూనిఫాం ధరించి విధులు నిర్వర్తించాలన్నారు. కానీ ఆర్జీ-3లో అందుకు భిన్నంగా సివిల్‌లో హాజరై మస్టర్ వేసుకొని ఇంటికి వెళ్తున్నారన్నారు. ఈ విషయమై కాంట్రాక్టర్, ఎస్ అండ్ పీసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినాపట్టించుకోకపోవడంలేదన్నారు. యాజమాన్యం విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

లాంగ్ స్టాండింగ్ ఆఫీసర్లను బదిలీ చేయాలి

రామగిరి, జూన్ 15: సింగరేణిలో లాంగ్ స్టాండింగ్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని బీజేపీ నేత ములుమూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆ యన విలేకరులతోమాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా వివిధ డివిజన్లలో పని చేస్తున్న అధికారులు కంపెనీలో తిష్టవేసి కూర్చున్నారన్నారు. గుర్తింపు సంఘాల ద్వారా అధికారులపై ఒత్తిడి తెచ్చి విధుల్లో దీర్ఘకాలం కొనసాగుతున్నారన్నారు.

డిమాండ్లను నెరవేర్చాలి

మంథని, జూన్ 15: మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ నాయకులు కోరారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పెండ్రి రమ కు శనివారం వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు బూడిద గణేశ్, ఆర్ల సందీప్, మున్సిపల్ యూనియన్ నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, రాజయ్య, మల్లేశ్, పోశమ్మ ఉన్నారు.

బియ్యం పంపిణీ

కమాన్‌పూర్, జూన్ 15: రొంపికుంట పరిధిలోని తెనుగుపల్లెకు చెందిన చొప్పరి శంకర్‌కు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోయింది. బాధిత కుటుం బానికి ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్